# నమస్తే తెలంగాణ

జోగులాంబ గద్వాల వనపర్తి

5 | మహబూబ్‌నగర్, మంగళవారం 13 ఫిబ్రవరి 2024 | JOGULAMBA GADWAL WANAPARTHY


### ఇప్పటికీ మూడెకరాలకే..

యాసంగికిపా త పద్ధతిలోనే రైతుబంధు సాయంఅ ందిస్తామని, వచ్చే వానకాలం రైతుభరోసా పేరుతోఎక రాకు రూ.15 వేలు చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగా గత డిసెంబర్ నుంచి కేసీఆర్ ప్రభుత్వం అందించినవిధం గానే డబ్బులు జమ చేస్తూ వస్తున్నది. అయి తే ఈ సాయం అందజేత నత్తనడకను తలపిస్తున్న ది. రెండు నెలలు కావస్తున్నా కేవలం మూడెకరా లు ఉన్న రైతులకే సాయం అందింది. ఇక మొత్తానికి ఇవ్వడానికి ఎన్ని నెలల సమయం పడుతుందని రైతులు ప్రశ్నిస్తున్నారు. పంట పెట్టుబడి కో సం వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నామని, మళ్లీ మా పరిస్థితి మొదటికొచ్చిందని పలువురు వాపోతున్నారు. ఇలా అయితే పంటలెలా పండించుకోవాలి.. ఇక మా పరిస్థితి ఏంగావాలో అని వాపోతున్నారు.

### రూ.5 వేలకే దిక్కులేదు.. రూ.15 వేలు ఎలా ఇస్తారు..

కేసీఆర్ ప్రభుత్వం వానకాలం, యాసంగి సాగుకు పెట్టుబడి సాయంగా ఎకరాకు రూ.10 వేలు రైతుల ఖాతాల్లో జమ చేసేది. అయితే ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతు భరోసా కింద ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చింది. తీరా అధికారంలోకి వచ్చాక పాత పద్ధతిలోనే రైతుబంధు అందిస్తామని సీఎం రేవంత్ చెప్పడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాయాన్ని కూడా నత్తను పోలినట్లు వేస్తుండడంపై ఆందోళన చెందుతున్నారు. నమ్మితే నట్టేట ముంచారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాయం గురించి అడిగితే కాంగ్రెస్ మంత్రి ఒకరు చెప్పుతో కొట్టాలని మాట్లాడడంపై మండిపడుతున్నారు. ఎవరు ఎవర్ని చెప్పుతో కొడతారో కాలమే సమాధానం చెబుతుందని హెచ్చరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల వరకే.. చేతల ప్రభుత్వం కాదని రైతు సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

### అప్పు చేసి సాగు చేస్తున్నం..



కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు డబ్బులు వేయకపోవడంతో రైతులు అప్పులు చేసి పంటలు సాగు చేసే పరిస్థితిఏర్ప డింది. కేసీఆర్ ప్రభుత్వంలో అదునుకు రైతుబంధుద్వారా రైతుల ఖాతాల్లో డబ్బులు పడేవి. రేవంత్‌రెడ్డిరై తుబంధును రూ.10వేల నుంచి రూ.15వేలు ఇస్తానని చెప్పి, పంటల సీజన్ అయిపోయి రెండు నెలలు గడుస్తున్నాఇ ంతవరకు పంటపెట్టుబడి వేయడం లేదు. నాకు4ఎ కరాల 22 గుంటల పొలం ఉంది. సాగుచే యడానికిడబ్బు ల్లేక రూ.3 వడ్డీ తెచ్చివరి నారు వేశా. రూ.లక్షా పదివేలు పెట్టుబడి అయ్యింది. ఈ ప్రభుత్వం రైతుబంధు వేస్తుందని ఆశతో ఎదురుచూస్తున్నా ఇప్పటి వరకు ఒక్క పైసా కూడా సాయంఅ ందించలేదు.

*– బోల శేఖర్, రైతు, శేరిపల్లి, భూత్పూర్ మండలం*

### ఇప్పటివరకు డబ్బు లు రాలే..



ఇప్పటి వరకు రైతు బంధు రాలేదు. వస్తదనే నమ్మకం కూడా లేదు. కేసీఆర్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం క్రమం తప్పకుండా రైతుబంధు ఇచ్చింది. పంట పెట్టుబడికి చాలా అక్కరకు వచ్చేది. గిప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు రైతుబంధు ఇస్తలేదు.. అప్పులు చేయాల్సిందే.. మిత్తి కట్టాల్సిందే. కాంగ్రెస్ పాలనలో రైతుల బతుకులు మారుతాయనే నమ్మకం లేదు. నాకు 3 ఎకరాల 38 గుంటల వ్యవసాయ పొలం ఉంది. రైతుబంధును పెంచి ఇస్తమన్నారు.. ఇప్పుడేమో అసలుకే మోసం వచ్చింది.

*– తుమ్మేటి బక్కిరెడ్డి, రైతు, చారకొండ*

### జోగుళాంబ సన్నిధిలో అనిల్ రావిపూడి సందడి

అలంపూర్, ఫిబ్రవరి 12 : అష్టాదశ శక్తి పీఠాల్లో ఐదో శక్తి పీఠమైన అలంపూర్ జోగుళాంబ ఆలయాలను ప్రముఖ సినీ దర్శకుడు అనిల్ రావిపూడి సోమవారం దర్శించుకున్నారు. జోగుళాంబ వార్షిక బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన ఆయనకు దేవస్థానం వారు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చనతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనం పలికారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, అర్చకులు ఉన్నారు.



జోగుళాంబ ఆలయంలో దర్శకుడు అనిల్ రావిపూడి




"కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామానికి చెందిన రైతు రాజయ్య (పేరు మార్చాం)కు ఐదెకరాల వ్యవసాయ పొలం ఉన్నది. యాసంగిలో వరి నాటేందుకు రెండున్నర ఎకరాలు సిద్ధం చేసుకున్నాడు. వరి నాటే సమయం ఆసన్నమైంది. నాటు వేసే కూలీలకు, ఎరువుల బస్తాలకు డబ్బులు అవసరమవుతున్నాయి. రైతుబంధు డబ్బులు ఖాతాలో జమకాలేదు. చేతిలో చిల్లిగవ్వ లేదు. ఒకరిద్దరు స్నేహితులను అడిగి చూశాడు. ఫలితంలేదు. ఇంటికి వచ్చి ఏం చేయాలి దేవుడా అంటూ దీనంగా కూర్చున్నాడు. రాజయ్య బాధను గమనించిన అతని భార్య మెడలో పసుపు కొమ్ము కట్టుకుని బంగారు పుస్తెలతాడు భర్త చేతిలో పెట్టింది. ఆమె వంక బాధతో చూసిన రాజయ్య పంట చేతికి రాగానే విడిపించి ఇస్తానని సర్దిచెప్పాడు. తర్వాత గుండెను బండ చేసుకొని వ్యాపారి వద్ద కుదువ పెట్టేందుకు కల్వకుర్తికి వెళ్లాడు. రైతుబంధు సాయం ఆలస్యమవుతుండటంతో ఇది కేవలం రాజయ్యకు వచ్చిన కష్టం కాదు. దాదాపు రైతులందరిదీ ఇదే పరిస్థితి."

# రెండు నెలలు.. మూడెకరాలు!

## "సా..గుతున్న రైతుబంధు"

- పెట్టుబడి సాయం కోసం నిరీక్షణ
- అరకొర అందడంతో రైతన్న అవాక్కు
- నాగర్‌కర్నూల్ జిల్లాలో 3,22,724 మంది..
- మూడెకరాల్లోపు ఉన్నవారు 53,617 మంది కర్షకులు
- విశ్వాసాన్ని కోల్పోతున్న కాంగ్రెస్ సర్కారు



కల్వకుర్తి, ఫిబ్రవరి 12 : కాంగ్రెస్ పార్టీ ఇచ్చినవి అమలు కాని హామీలని అర్థమవుతుందని రైతులు ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు పెట్టుబడి సాయంగా రైతుభరోసా పథకం ద్వారా ఎకరానికి రూ.15 వేల చొప్పున వారి ఖాతాల్లో జమచేస్తామని రేవంత్‌రెడ్డి ప్రకటనలు నోటి మాటలుగానే మిగిలిపోయాయి. ఇక చేసేది లేక కేసీఆర్ ప్రభుత్వం అందించిన విధంగానే ఎకరాకు రూ.5 వేల చొప్పున 2023లోని డిసెంబర్ 12 నుంచి రైతుబంధు సాయాన్ని సర్కారు వేస్తున్నది. ఇది కూడా అరకొరే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండునెలలు కావస్తున్నా.. ఇంకా మూడెకరాల వరకు మాత్రమే సాయం అందింది. ఇది ఇలాగే సాగితే ఏడాది పొడవునా రైతుబంధు కోసం కర్షకులు ఎదురు చూడాల్సిందే.

నాగర్‌కర్నూల్ జిల్లాలో మొత్తం 3,22,724 మంది రైతులు ఉన్నారు. వీరి ఆధీనంలో 7,59,793 ఎకరాల వ్యవసాయ పొలం ఉన్నది. వీరికి ఎకరాకు రూ.5 వేల చొప్పున ఇస్తే రూ.379.90 కోట్లు అవసరమవుతాయి. ఎకరంలోపు రైతులు 1,02,912, రెండెకరాలు ఉన్న రైతులు 81,060 మంది, మూడెకరాలు ఉన్న రైతులు 53,617 మంది, నాలుగెకరాలు ఉన్న రైతులు 34,824 మంది, ఐదెకరాలు ఉన్న రైతులు 25,600 మంది, పదెకరాలు ఉన్న రైతులు 20,594, పదికిపైగా భూములున్న రైతులు 4,117 మంది ఉన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు పెట్టుబడి సాయాన్ని వారి ఖాతాల్లో వారం, పదిరోజుల్లోనే జమచేసేది. ఎకరం నుంచి మొదలు పెట్టి 10 రోజుల్లో రైతులందరికీ సాయం అందించేది.

కానీ ప్రస్తుత ప్రభుత్వం వేసే సాయాన్ని చూసి రైతులు అవాక్కవుతున్నారు. సాయం ఎప్పుడందుతుంది.. యాసంగి సాగు ఎప్పుడు ప్రారంభించాలని ఆందోళన చెందుతున్నారు.

### సాయం కోసం ఎదురుచూపు



రైతుబంధు సాయం ఎప్పుడిస్తారని రోజూ ఎదురు చూస్తున్నాం. చూసి చూసి కండ్లు కాయలు కాస్తున్నాయే తప్పా సాయం మాత్రం అందడం లేదు. కేసీఆర్ ప్రభుత్వం పెట్టుబడి సాయం వేస్తున్నామని చెప్పిన వెంటనే బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేవి. నాకు నాలుగు ఎకరాల 30 గుంటల పొలం ఉన్నది. ఈసారి పత్తి, వరి, వేరుశనగ సాగు చేశాను. రెండెకరాల్లో వేసిన వేరుశనగ తీయడానికి కూలీలకు డబ్బులు కావాలి.. రైతుబంధు సాయం వస్తే వారికి, లేదా ఇతర ఖర్చులకు ఉపయోగపడేవి. రెండు నెలలాయే.. డబ్బులు పడటం లేదు. ఇక చేసేది లేదు.. ఎవరినైనా మిత్తికి డబ్బులు అడగాలి. రైతు బంధు పైసలు వేయడానికి దిక్కూ దివాణా లేదు.. ఇక రుణమాఫీ అంతా బూటకమే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు నమ్మితే నట్టేట మునుగుడు ఖాయం.

*– బిట్ల ధర్మారెడ్డి, రైతు, మర్రిపల్లి*

### రైతుబంధు లేదు.. భరోసా లేదు..



కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు నెలలు గడిచింది. రైతు భరోసా పేరుతో పెట్టుబడి సాయం పెంచి ఇస్తామని సీఎం చెప్పారు. రెండు నెలలైనా నేటికీ పాతది లేదు.. కొత్తది లేదు.. రెండు నెలల నుంచి అదిగో ఇప్పుడు.. ఇదిగో అప్పుడు.. అంటున్నారే తప్పా.. ఖాతాలలో పడింది లేదు. యాసంగిలో పంటల సాగు కోసం మళ్లీ షావుకార్ల వద్దకు వెళ్లాలి. నమ్మించి నట్టేట ముంచినట్లు ఉన్నది కాంగ్రెస్ పాలన. సాయం ఇస్తారన్న నమ్మకం రోజు రోజుకూ సన్నగిల్లుతున్నది. నాకు మూడెకరాల పొలం ఉన్నది. ఇప్పటి వరకు పైసలు జమ కాలేదు. కేసీఆర్ ప్రభుత్వం మాత్రం రైతుబంధు ఇస్తమని చెప్పిన వెంటనే వారం రోజుల్లో పెట్టుబడి సాయాన్ని జమ చేసేది. రైతుల మొబైల్ ఫోన్లకు టింగ్ టింగ్ మంటూ మెసేజ్‌లు వచ్చేవి.

*– సురేందర్‌రెడ్డి, రైతు, ముచ్చర్లపల్లి*

## మా అమ్మను మంచిగా చూసుకోండి

- స్నేహితుడికి ఫోన్‌లో చెప్పి.. యువకుడి ఆత్మహత్య
- అప్పుల బాధలే కారణం
- అమ్మాపూర్‌లో విషాదఛాయలు


నవాబ్‌పేట, ఫిబ్రవరి 12 : నాకు అప్పుల బాధలు అధికమయ్యాయి.. నేను చనిపోతున్నాను.. మా అమ్మను మంచిగా చూసుకోండి..అంటూ అమ్మాపూర్ గ్రామానికి చెందిన నర్సింహాచారి(27) తన స్నేహితుడికి ఫోన్‌లో సమాచారం ఇచ్చి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపుతోంది. ఎస్సై అభిషేక్‌రెడ్డి కథనం మేరకు.. మండలంలోని అమ్మాపూర్ గ్రామానికి చెందిన నర్సింహాచారి అప్పులు చేసి గ్రామంలోనే ఇల్లు కట్టాడు. కాగా ఇటీవల నర్సింహాచారికి అప్పుల బాధలు అధికం కావడంతో రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో తన స్నేహితుడు నర్సింహులుకు ఫోన్ చేసి తాను చనిపోతున్నానని, తన అమ్మ గీతమ్మను మంచిగా చూసుకోవాలని చెప్పి.. ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. గ్రామంలో అందరి తో కలివిడిగా ఉండే నర్సింహాచారి ఆత్మహత్యతో అమ్మాపూర్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

కాగా 15 ఏండ్ల కిందట నర్సింహాచారి తండ్రి శ్రీనివాసాచారి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. భర్త, కుమారుడు మృతి చెందడంతో గీతమ్మ అనాథగా మారింది. నర్సింహాచారి తల్లి గీతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై అభిషేక్‌రెడ్డి తెలిపారు.

## మరో ఉద్యమానికి సిద్ధం కావాలి

- నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి పిలుపు
- గుమ్మకొండలోబీఆ ర్ఎస్ ముఖ్యనాయకులసమా వేశం

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 12 : పదేండ్లపాటు కాపాడుకున్న రాష్ట్ర హక్కులను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతోనే కేంద్రంలోని మోదీ సర్కారుకు ధారాదత్తం చేస్తున్నదని నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం తిమ్మాజిపేట మండలం గుమ్మకొండలో బీఆర్ఎస్ ముఖ్యనాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించడంపై మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 14 ఏండ్లు ఉద్యమం చేసింది బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులేనని గుర్తు చేశారు. అదే తరహాలో కేంద్రానికి ప్రాజెక్ట్‌లు అప్పగించడంపై కొట్లాడుదామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాజెక్టులు అప్పగిస్తూ సంతకాలు చేసిందన్నారు. దీంతో భవిష్యత్తులో ఉమ్మడి పాలమూరు, నల్లగొండ జిల్లాలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. అదేవిధంగా సాగు, తాగునీరు, కరెంటుకు ఇబ్బందులు వస్తాయన్నారు. ఇందుకోసం మాజీ సీఎం కేసీఆర్ ఉద్యమానికి పిలుపు ఇచ్చారని, ఇందులో భాగంగా మంగళవారం నల్లగొండలో జరిగే భారీ బహిరంగ సభకు మండలం నుంచి ప్రజలు, రైతులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు జోగు ప్రదీప్, బైకని శ్రీనివాస్, శ్రీనివాస్‌యాదవ్, వేణుగోపాల్‌గౌడ్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్నమా జీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

# పాలమూరుకు అన్యాయం చేస్తారా..?

- ప్రాజెక్టులనుకేఆ ర్ఎంబీకి అప్పగిస్తూ ఒప్పుకొన్నది మీరేకదా!
- నిజం బయటకు వచ్చే సరికి నాలుక మడత పడిందా..?
- హామీల నుంచి తప్పుకొనేందుకు 'కాళేశ్వరం' కథలు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగినమా జీ మంత్రి సింగిరెడ్డి
- ప్రతిపక్షంలే కుండా చేయాలని కుట్ర : గువ్వల బాలరాజు




సమావేశంలో మాట్లాడుతున్నమా జీ మంత్రి సింగిరెడ్డిని రంజర్‌రెడ్డి,బీఆ ర్ఎస్‌జి ల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కల్వకుర్తి, ఫిబ్రవరి 12 : పాలమూరుకు మేలు చేస్తారా.. అన్యాయం చేస్తారా..? అనేది కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించుకొని ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కల్వకుర్తి నియోజకవర్గస్థాయి బీఆర్ఎస్ కార్యకర్తలతో సోమవారం సీకేఆర్ ఫంక్షన్ హాల్‌లో మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలను చేపట్టి శరవేగంగా పనులు పూర్తి చేసిందన్నారు. పాలమూరు బిడ్డలకు మళ్లీ జీవన్మరణ సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని మండిపడ్డారు. కృష్ణాజలాలపై ఉన్న ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి ధారాదత్తం చేశారని, దీన్ని ఆధారాలతో బీఆర్ఎస్ పార్టీ బహిర్గతం చేయడంతో కాంగ్రెస్ బుద్ధిమంతులు తిరిగి తమపైనే ఎదురుదాడికి దిగుతున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ హక్కులను హరించే విధంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కుటిలత్వాన్ని ఎప్పటికప్పుడు తెలంగాణ బిడ్డలకు తెలియజెబుతూ వారిలో చైతన్యం నింపుదామన్నారు. కేఆర్ఎంబీపై బీఆర్ఎస్ శ్రేణుల్లో చైతన్యం నింపేందుకు మంగళవారం నల్లగొండలో పార్టీ అధినేత కేసీఆర్ నిర్వహిస్తున్న సభను విజయవంతం చేయాలని కోరారు. కృష్ణానదీ జలాలలో తెలంగాణ వాటాపై కేసీఆర్ ఎప్పుడూ రాజీ పడలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే తెలంగాణ ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగిస్తూ సంతకం చేసిందన్నారు. ఎన్నికలకు రెండేండ్ల ముందుగానే తెలంగాణ వ్యతిరేక మీడియా సహకారంతో కాంగ్రెస్ పార్టీ కేసీఆర్ సర్కార్‌పై విషం చిమ్మే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని ఆరోపించారు. ప్రతి చిన్న అంశాన్ని బూతద్ధంలో చూపుతూ తెలంగాణ ప్రజల హృదయాల్లో విషం నింపారని దుయ్యబట్టారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఏజెన్సీలు మెచ్చుకుంటూ రివార్డులు ఇచ్చిన విషయాలను గుర్తు చేశారు. ఇంత మంచి జరుగుతున్నా.. తెలంగాణ వ్యతిరేక ఆంధ్ర మీడియా, అధికారం కోసం గోతికాడ నక్కలా ఎదురుచూస్తున్న కాంగ్రెస్ నాయకులు తెలంగాణ బిడ్డల మనసులను విషతుల్యం చేశారని చెప్పారు. కొంతమంది కుహన మేధావులు అదే పనిగా బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారని.. ఇప్పుడు సదరు మేధావులు రైతుబంధు, రుణమాఫీ, ఆరు గ్యారెంటీలపై ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. కొత్తొక వింత పాతొక రోత అనే విధంగా కాంగ్రెస్ పార్టీ అది చేస్తాం.. ఇది చేస్తామంటూ ఎన్నో హామీలను ఇచ్చిందని, ప్రజలు వాటిని నమ్మడంలో కొత్తేమీ లేదని ఎద్దేవా చేశారు. ప్రతి సమాజంలో పరివర్తన ఉంటుందని, అందులో భాగంగా బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోయిందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల వ్యత్యాసం ఓట్లు కేవలం 1.85 శాతం మాత్రమేనని అన్నారు. మళ్లీ పుంజుకొని అధికారం సాధించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తెలంగాణ విద్రోహ పనులను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాలను పాటిస్తూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుదామని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మనుగడ ఆరిపోయే దీపంలా ఉందని ఎద్దేవా చేశారు. రెండు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు ఆశలు సన్నగిల్లాయని చెప్పారు. వేరుశనగ రైతులు గిట్టుబాటు ధర కోసం ఉద్యమబాట పడుతున్నారని, కల్వకుర్తి, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్‌లో రైతులు చేస్తున్న ఆందోళనను వివరించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పులను ఎత్తిచూపుదామని, ప్రజల పక్షాన అనునిత్యం పోరాటాలకు సిద్ధంగా ఉందామని పిలుపునిచ్చారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడేలా, బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని సూచించారు.

మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ ప్రతిపక్ష పాత్రను సమర్థవంతంగా పోషిద్దామని చెప్పారు. ప్రజల కష్టాలు, సంతోషంలో పాలుపంచుకుందామన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలయ్యేలా పోరాటాలకు సిద్ధంగా ఉందామని సూచించారు. గతంలో జరిగిన విషయాలను మరిచిపోదామని, ఇక నుంచి అందరం కలిసికట్టుగా ఉందామని, తాను కూడా కార్యకర్తలకు అనునిత్యం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. అంతకు ముందు బీఆర్ఎస్ కార్యకర్తలు పలు అంశాలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం సర్పంచులు, ఉప సర్పంచులు, పాలకవర్గ సభ్యులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ షాహెద్, ఎంపీపీ మనోహర, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, విజయ్‌గౌడ్, మనోహర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పత్యానాయక్, అర్జున్‌రావు, పుట్ట రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి

- పంటలకుమ ద్దతు ధర కల్పించాలి
- రైతులకుఅ ండగానిల వాలి
- అచ్చంపేటచై ర్‌పర్సన్‌పై దాడి హేయనీయం
- బీఆర్ఎస్‌జి ల్లా అధ్యక్షుడు గువ్వల

అచ్చంపేట, ఫిబ్రవరి 12 : అచ్చంపేట మార్కెట్ చైర్‌పర్సన్ అరుణపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించి వెంటనే క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు డిమాండ్ చేశారు. దాడిని ఖండిస్తూ సోమవారం ఆయన స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం సకాలంలో స్పందించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఉంటే ఈ ఘటన జరిగేది కాదన్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా రైతులకు గిట్టుబాటు ధర కల్పించి పంటలను కొనుగోలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండునెలలు పూర్తైనా ఆ ఊసే ఎత్తకపోవడం, రైతులు ధర లేక ఆందోళకు గురికావడంతో ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయంగా మారిందన్నారు. ఈ దాడికి ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. ఈ దాడిపై కొందరు మాట్లాడుతూ ఇది ఇతర పార్టీలవారు చేశారని ఘటన వెనుక ఉన్న వారిపై విచారణ జరుపుతామని చెప్పి త ప్పించుకొనే ప్రయత్నం చేస్తున్నారన్నారు. స్థానిక ఎ మ్మెల్యే వంశీకృష్ణ ఘటన జరిగిన రోజు అచ్చంపేటలోనే ఉండి కనీసం ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు వెళ్లి మాట్లాడలేదని ఇప్పుడేమో నాకు అసెంబ్లీ ఉంది రెండు రోజుల తర్వాత వచ్చి విచారణ జరిపిస్తానని తప్పించుకొనే ధోరణి సరైందికాదన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకతతోనే చైర్‌పర్సన్‌పై దాడి జరిగిందన్నారు. ఘటనపై విచారణ జరిపించి దాడికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించలేదనే కోపంతో రైతులు ఆగ్రహానికి గురికావడం జరిగిందన్నారు. రైతులు, చైర్‌పర్సన్ మధ్య వ్యక్తిగత ఘటనగా ఎమ్మెల్యే మాట్లాడిన తీరు ఉందన్నా రు. గత వారం రోజుల్లో రైతులు రెండు సార్లు మద్దతు ధర కోసం రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ కనీసం మార్కెట్‌కు వెళ్లి రైతులు, వ్యాపారస్తులతో మాట్లాడిన పరిస్థితి లేదన్నారు.

ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు అందరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఘటనపై వెంటనే ప్రభుత్వం స్పందించి, చైర్‌పర్సన్‌పై జరిగిన అమానుష దాడికి ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమండ్ చేశారు. మద్దతు ధర కోసం రైతులు అనేక మార్గాల్లో ఆందోళనలు చేయవచ్చు.. కానీ చైర్‌పర్సన్ అని కూడా చూడకుండా విచక్షణా రహితంగా దాడి చేయడం, అవమానించడం సరైందికాదన్నారు. రైతులు సంయమనంతో ఉం డాలని కోరారు.